بِسۡمِ اللّٰہِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡد

**Summary of Friday Sermon Hadhrat Khalifatul Masih V 23.03.2018 (Telugu)**

# ప్రవక్తృత్వ విధానముపై ఈ సంస్థను పరీక్షించినచో సత్యము ఎవరి పక్షమున వున్నదో తెలియును, సందేశహరులు తెలిపినదే మేము తెలుపుతాము, ఖుర్‌ఆన్, హదీస్, వివేక నిదర్శనములు అనగా ప్రస్తుత అవసరములు సంస్కర్తను ఆశించును, అల్‌హకమ్ పత్రిక లండన్ నుండి పునఃప్రారంభం

*హజ్రత్ అమీరుల్ మోమినీన్ ఖలీఫతుల్ మసీహిల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ 23.03.2018 తేదీన - మస్జిద్ బైతుల్ ఫుతూహ్ లండన్‌లో ప్రసంగించిన ఖుత్బా జుమా సారాంశము*

తషహ్హుద్, తఅవ్వుజ్, సూర ఫాతిహా పఠనానంతరం హుజూరె అన్వర్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ ఇట్లనిరి. నేడు 23 మార్చి. మసీహ్ మౌవూద్ దినోత్సవముగా ఈ రోజును జమాఅత్‌లో జరుపుకుంటాము. మసీహ్ మౌవూద్ దినోత్సవము పేరున ఈ రోజు జమాఅత్‌లో సభలు నిర్వహిస్తారు. మసీహ్ మౌవూద్ అవతరణ అవసరము, ఉద్దేశము, స్థాయిని తెలిపిన హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం కొన్ని పంక్తులను ప్రవేశపెట్టుతాను. వారి ప్రకటన తరువాత నామమాత్రపు ముస్లిం ధర్మపండితులు వారికి వ్యతిరేకంగా సామాన్య ముస్లిములను రెచ్చగొట్టుటకు శతవిధాలా ప్రయత్నించిరి. కాని అల్లాహ్ తఆలా సహాయ సహాకారముతో వారి జమాఅత్ దిన దినాన అభివృద్ధి చెందుచున్నది. సత్యవంతులు వారి జమాఅత్‌లో ప్రవేశించుచున్నారు. అల్లాహ్ తఆలా వాగ్దానముల మేరకు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం తమ రాకను ఇట్లు తెలిపిరి. నేనే మసీహ్ మౌవూద్‌నని తెలుపుచు వారిట్లు ప్రకటించిరి.

దైవ ఏకత్వము, మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం మర్యాద, గౌరవము,సత్యము, దైవ గ్రంథము అల్లాహ్ తఆలా తరపున అయినందున హింస, దౌర్జన్యముతో దాడులు చేయబడెను. అప్పుడు శిలువను విరగ్గొట్టు వారిని అల్లాహ్ తఆలా ప్రకోపము ఆశించదా? అల్లాహ్ తఆలా తన వాగ్దానము اِنَّا نَحۡنُ نَزَّلۡنَا الذِّکۡرَ وَاِنَّا لَہٗ لَحٰفِظُوۡنَ పరచిపోయినాడా? అల్లాహ్ తఆలా వాగ్దానములన్నియు నిజమైనవే. అతడు తన వాగ్దానము మేరకు ప్రపంచములో ఒక భయపెట్టువానిని పంపెను. కాని ప్రపంచము అతన్ని స్వీకరించలేదు. కాని అల్లాహ్ తఆలా అతన్ని తప్పక స్వీకరించును. అతి గొప్ప బలమైన దాడులతో అతని సత్యమును బహిర్గతము చేయును. నేను అల్లాహ్ తఆలా సత్యమైన వాగ్దానముల మేరకు మసీహ్ మౌవూద్‌గా అవతరించినానని నేను నిజముగా తెలుపుచున్నాను. మీరు కోరినచో స్వీకరించవచ్చును లేదా నిరాకరించవచ్చును. కాని మీరు తిరస్కరించినచో ఒరిగేదిమియును లేదు. అల్లాహ్ తఆలా సంకల్పించినది జరిగి తీరును. ఎందుకనగా అల్లాహ్ తఆలా ముందుగానే బరాహీన్ (పుస్తకము)లో ఇట్లు తెలిపెను. صَدَقَ اللّٰہُ وَرَسُوۡلُہٗ وَکَانَ وَعۡدًا مَّفۡعُوۡلًا అనగా అల్లాహ్ అతని ప్రవక్త మాట నిజమయ్యెను. అల్లాహ్ వాగ్దానము పూర్తి అయ్యెను. మరో సందర్భమున వారిట్లనిరి. ప్రవక్తృత్వ విధానములో ఈ సంస్థను పరీక్షించుము. అనంతరం సత్యము ఎవరి వైపున్నదో చూడుము. భావరూప సూత్రములు, ప్రతిపాదనలతో ఏమియును కాదు. నేను భావరూప మాటలతో తనను తాను ధృవీకరించుకోను. నేను నా ప్రకటనను ప్రవక్తృత్వ విధానముతో పరీక్షించెదను. ఈ సూత్రము ప్రకారము అతని సత్యమును ఎందుకు పరీక్షించకూడదు. ఇట్లనిరి. మనస్ఫూర్తిగా నా మాటలు వినే వారు తప్పక లబ్ది పొందుతారు, నమ్ముతారని నేను నమ్ముచున్నాను. మనసులో మోసము, కపటము కలిగిన వారు నా మాటలతో ఎలాంటి లబ్ది పొందలేరు.

మా ప్రకటన గురించి మాతో నిదర్శనము అడుగుట ప్రతి సత్యాన్వేషుని కర్తవ్యము. ఇందుకు మేము ప్రవక్తలు తెలిపినదే తెలుపుతాము. ఖుర్‌ఆన్, హదీస్, వివేక నిదర్శనములు అనగా ప్రస్తుత అవసరములు సంస్కర్తను ఆశించును. అల్లాహ్ తఆలా నా హస్తమున బహిర్గతపరచిన సంకేతములను నేను ఒక క్రమ పద్ధతిలో రచించితిని. ఇందులో సుమారు 150 సంకేతములు గలవు. వాటికి సుమారు కోటిన్నర మంది సాక్షులుగా వున్నారు. అవివేక మాటలు తెలుపుట మంచిది కాదు.

అతడు న్యాయమూర్తిగా అవతరించునని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం ఉపదేశించిరి. చెడు స్వభావికులు నమ్ముటకు సిద్ధము కానందున అనవసర సంబాషణ, నిందారోపణ చేస్తారు. కాని అల్లాహ్ తఆలా తన వాగ్దానము మేరకు అతి గొప్ప నిదర్శనములతో నా సత్యమును బహిర్గతము చేయునని గుర్తుంచుకొనుము. నేను అసత్యమాడినచో అతడు తక్షణమే నన్ను హతమార్చునని నేను నమ్ముతాను. ఎందుకనగా నా వ్యాపారమంతా అతని వ్యాపారము. నేను అతని తరపుననే వచ్చినాను. నన్ను తిరస్కరించుట అతన్ని తిరస్కరించినట్లు అగును. అందుకే అతడు స్వయముగా నా సత్యమును బహిర్గతపరచును.

మసీహ్ మౌవూద్‌ను తిరస్కరించడంతో ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం తిరస్కరణ అగునని మరింత విస్తృతంగా తెలుపుచు హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి. మసీహ్ మౌవూద్‌ను తిరస్కరించడంతో మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం తిరస్కరణ ఎలా అగును? ఎందుకనగా ప్రతి శతాబ్ది ఆరంభమున ఒక సంస్కర్త అవతరించునని వారు చేసిన వాగ్దానము మఆజల్లాహ్ అసత్యమయ్యెను. ఇటులనే వారు ఇమామకుమ్ మిన్‌కుమ్ అని తెలిపిరి. మఆజల్లాహ్ అది కూడ అసత్యమయ్యెను. శిలువ కుట్ర సందర్భమున ఒక మసీహ్, మహ్దీ అవతరించునని వారు శుభవార్తనందించిరి మఆజల్లాహ్ అది కూడ అసత్యమయ్యెను. ఎందుకనగా కుట్ర ఏర్పడినది కాని ఇమామ్ అవతరించలేదు. ఈ విషయములను ఒకరు ఆచరణాత్మకంగా అంగీకరించినచో అతడు ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంను తిరస్కరించినవాడగునా కాదా?

ఇట్లనిరి. ఖుర్‌ఆన్, హదీస్‌ను ధృవకీరించు, సంకేతమును నేను. నేను దుర్మార్గుడను కాను మార్గదర్శకున్ని. నేను అవిశ్వాసున్ని కాను, విశ్వాసులలోని మొదటి వాడను. అల్లాహ్ చెప్పినది మాత్రమే నేను చేస్తాను, అదే సత్యము. అల్లాహ్ తఆలాపై నమ్మకము గలవాడు, ఖుర్‌ఆన్, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లంను సత్యమని నమ్మినవానికి నా నోట విని మౌనము వహించుటయే ఉత్తమము. కాని హద్దులు దాటి అమర్యాదను ప్రదర్శించువానికి అల్లాహ్ తఆలా స్వయముగా బుద్ధి చెప్పును.

వారి హృదయములో లోభితనము, మొడితనము లేనిచో నా మాటలను వినవలెను, నన్ను అనుసరించవలెను. అనంతరం అల్లాహ్ తఆలా వారిని అంధాకరములో వుంచునా కాంతి వైపు తీసుకెళ్లునా చూడవచ్చును. సహనము, సత్యముతో నన్ను అనుసరించువాడు నాశనము కాడని నా నమ్మకము. జీవితములో ఎన్నడు వినాశనము సంభవించదు. నిష్కపటమైన హృదయము, దైవభీతి గలవానికి ద్వితీయ అవతరణ గురించి హ్రజత్ ఈసా అలైహిస్సలాం తీర్పును గుర్తు చేయిస్తాను. మసీహ్ కంటే ముందు ఏలియా అవతరించవలెనను యూదుల ప్రశ్నకు మసీహ్ ఇచ్చిన సమాధానము సరియైనదా కాదా?

వారిట్లనిరి. అవతరించే యుహన్నా నేనే స్వీకరించదలచినచో స్వీకరించుమని మసీహ్ అనెను. దైవ ప్రవక్తలు ఎలా అవతరిస్తారో, మసీహ్ చెప్పినది నిజమేనని, సరియైనదని అల్లాహ్ తఆలాను విశ్వసించేవారికి తెలుసు. ఇట్లనిరి. ఇప్పుడదే సమస్య ఎదురైనదా కాదా ? చెప్పండి! దైవభీతి వున్నచో వెన్నులో వణుకు పుట్టును. ఈ ప్రకటన అసత్యమని అనేందుకు సాహసించరు. ఇతడు అసత్యుడైనచో ఇతడు స్వయముగా వినాశనమగునని అన్న ఫిర్‌ఔన్ జాతిలోని ఒక వ్యక్తిలో విశ్వాసము కూడ వీరిలో లేనందుకు విచారము! దైవభీతితో ఆలోచించినచో నా గురించి ఈ మాట అన్నచో బాగుండును. అల్లాహ్ తఆలా నన్ను ధృవీకరించుటకు నాకు సహకరించుచున్నాడా లేదా నా సంస్థను అంతమొందించుచున్నాడా?

హుజూరె అన్వర్ ఇట్లనిరి. చిన్న నగరము నుండి వెలువడిన ఉద్యమము అల్లాహ్ తఆలా కృపానుసారము నేడు 210 దేశములలో వ్యాపించినది. ఇదే వారి సత్యమునకు నిదర్శనము. 30, 40 సం॥ల క్రితం అహ్మదియ్యత్ అందే భావన లేని చోట కూడ సందేశము అందడమే కాక చాలా ధృడమైన విశ్వాసము గల వారిని అల్లాహ్ తఆలా ఎలా పుట్టించెననగా ఆశ్చర్యము కలుగును. ఒక సంఘటన తెలుపుతాను. బేనిన్‌లో 2012 సం॥లో జమాఅత్ ఏర్పడెను. అక్కడ ఇబ్రాహీమ్ గారు అహ్మదియ్యత్‌ను స్వీకరించిరి. అహ్మదియ్యత్ స్వీకరించిన తరువాత వనియ విధేయతలో చాలా అభివృద్ధి చెందిరి. తమ బంధువులకు సందేశము అందించడం మొదలు పెట్టిరి. వారి ప్రచారముతో ఆగ్రహానికి గురై వారి సోదరుడు వివాదము మొదలు పెట్టెను. అయినను వీరు ప్రచారము వీడలేదు. వారి కృషి

వలన చుట్టు ప్రక్కల మూడు గ్రామాలు అహ్మదియ్యత్‌ను స్వీకరించెను. వారి సోదరుడు తన మిత్రునితో కలిసి వీరిని హతమార్చుటకు ప్రణాళిక రచించెను. నేను స్వప్నములో ఇట్లు చూచితినని ఇబ్రాహీమ్ గారనిరి. నా పెద్ద సోదరుడు, అతని మిత్రుడు ఒక బొంద త్రవ్వి అందులో ఏదో వేయుచున్నారు. స్వప్నము తరువాత మూడు రోజులకే వారి పెద్ద సోదరుని మిత్రుడు అకస్మాత్తుగా వ్యాధికి గురై మృతి చెందెను. నా మిత్రునిపై మంత్రాలు చేసినాడని వీరి సోదరుడు ప్రచారము చేయడం మొదలు పెట్టెను. కొంత కాలము నేను మరల స్వప్నములో ఇట్లు చూచితినని ఇబ్రాహీమ్ గారనిరి. నా సోదరుడు ఒక చెట్టు ప్రక్కన నిలిచి తనను తాను కొలుచుకొంటున్నాడు. ఎవరైనా మరణించినప్పుడు అతనికి సమాధి త్రవ్వుటకు ఒక చెట్టు కొమ్మతో భౌతికకాయాన్ని కొలిచే ఆచారము ఈ ప్రాంతములో గలదు. కొన్ని రోజుల తరువాత గర్భవతిగా వున్న వారి పెద్ద సోదరుని భార్య రెండు రోజులలోనే మృతి చెందెను. ఇతడు మంత్రాలు చేసే వ్యక్తి అని వారి సోదరుడు ప్రచారము చేయుచు అక్కడి స్థానిక చీఫ్‌కు ఫిర్యాదు చేసి సహాయము కోరెను. అతడు కొన్ని డబ్బులు అడిగి ఇది తీసుకొని రా నేను చికిత్స చేస్తానని చెప్పెను. వారి సోదరుడు నగదు చెల్లించెను. ఇబ్రాహీమ్ గారిని చీఫ్ పిలిచి నువ్వు ఇదేమి చేస్తున్నావు? అని కోపగించుకొనెను. ఈ క్రొత్త మతమునెందుకు అవలంభించినావు. దీనిని వెంటనే వీడుము. లేనిచో రేపటి వరకు నీవు బ్రతికుండలేవు. ఇబ్రాహీమ్ గారిట్లనిరి. సత్యమనే నేను మతమును స్వీకరించినాను, కనుక దానిని నేను వీడలేను. మరణించుట జీవించుట అల్లాహ్ తఆలా అధికారములో గలదు. ఈ ప్రాంతములో దేవున్ని నేనే. నాకిష్టమొచ్చినట్లు నేను చేస్తాను. నేను ఏ తీర్మాణము చేయబోతున్నానో మీకు మంచిగా తెలుసు. రేపటి వరకు చనిపోవునని నేను ఎవరి గురించి చెప్పుతానే అతడు తప్పక మరణించును. మిమ్ములను నమ్మేవారిని మీరట్లు అనుచ్చొ. కాని దీని గురించి నేను మీతో ఏమియును అనలేను. కాని మతమును నేను వీడను. ఎందుకనగా ఇదే నిజమైన, సత్యమైన ఇస్లాం. ఇది విని అతనికి మరింత కోపము వచ్చెను. ఇతన్ని గదిలో బంధించమని అతడనెను. మీరు నా విషయములో జోక్యము చేసుకోకండని ఇబ్రాహీమ్ గారు వారితో అనిరి. వీరెంతో అత్యాశపరులు. కొంత నగదు తీసుకొని వారిని విడిచిపెట్టిరి. చీఫ్‌కు పశ్చవాత రోగము వచ్చెనని, అతడు కదిలే స్థితిలో లేడని తెల్లారి సమాచారము అందెను. రెండు రోజుల తరువాతనే అతడు మృతి చెందెను. దీనిని చూచి మా మధ్య సంధి కుదిరించగలరని వారి సోదరుడు కుటుంబ పెద్దలతో మనవి చేసెను. నాకెవరితో వివాదము లేనే లేదని వారనిరి. మేము సంధినే కోరుకుంటాము, ఇదే ఇస్లాం నిజమైన సందేశమని వారనిరి. ఈ సంకేతము వలన ఈ ప్రాంతములో చాలా ప్రభావము పడెను. అహ్మదియ్యత్ సత్యము ఋజువయ్యెను. ఇటువంటి విషయములు నేడు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం సత్యములో నిరూపితమగుచున్నవి. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం ఇట్లనిరి.

నేను అల్లాహ్ ప్రమాణము చేసి చెప్పుచున్నాను. నా సత్యము కొరకు వేలాది సంకేతములు బహిర్గతమైనవి, అగుచున్నవి, భవిష్యత్తులో కూడ అగును. అంతము కాలేదు. భవిష్యత్తులో కూడ అగునని వారనిరి. ఇది మానవ కల్పితమైనచో దీనికి ఇంత సహాయ సహాకారము అందేది కాదు. ఇది అల్లాహ్ తఆలా ప్రణాళిక అయినందుననే సహాయము లభించుచున్నది.

మేము ఇప్పటికే ఇస్లాం బోధనను అచరించుచున్నాము, ఇప్పటికే అనేక వర్గములున్నవి, మరో క్రొత్త వర్గమును సృష్టించవలసిన అవసరమేమిటని, మీ సంస్థలో ప్రవేశించే అవసరమేముందని విమర్శించే కొందరి ప్రజలకు సమాధానమిచ్చుచు హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం ఇట్లనిరి. వారిట్లని మోసము చేయుచున్నారని వారనిరి. అమాయకులు ఇటువంటి మాటలను విని మోసపోయే అవకాశమున్నది. వారిట్లనిరి. ఇటువంటి మాటలు అవివేకము, అజ్ఞానము వలన కలుగునని వారనిరి. ఇది నా పని కాదు. నేనీ సంస్థను ఏర్పాటు చేయలేదు. దీనిని అల్లాహ్ తఆలా స్థాపించెను. ఎందుకనగా విశ్వాసము బలహీనమగుచు ఇంత వరకు క్షీణించెను. తుదకు విశ్వాస శక్తి అంతమయ్యెను. ఈ సంస్థ ద్వారా నిజమైన విశ్వాస స్ఫూర్తిని కలిగించుటకు అల్లాహ్ తఆలా సంకల్పించెను. కనుక వారి విమర్శ నిరాధారమైనది. ముస్లిములు నిస్సందేహముగా బాహ్యములో ఆచరించుచున్నారు. కాని వారిలో స్ఫూర్తి లేదు, దైవభీతి లేదు. వారిట్లనిరి. ముస్లిములనబడు వారి కర్మలు సత్కర్మలైనచో వారికి సత్ఫలితములు ఎందుకు కలగడం లేదు.

ఈ విషయమును వివరించుచు వారిట్లనిరి. బాహ్యాంతర వివాదములు, దాడుల నుండి ఇస్లాంను రక్షించుటయే మసీహ్ మౌవూద్ ఆగమన ఉద్దేశము. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం కూడ ఈ వార్త అందించిరి. వారిట్లనిరి. చివరి కాలములో రెండు రకాల కుట్రలు ఏర్పడునని ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం వార్తనందించిరి. ఒకటి అంతర్గతమైనది రెండవది బాహ్యమైనది. ముస్లిములు సత్యమైన మార్గదర్శనమును అవలంభించకపోవడం, షైతానీ ప్రభావితములో పడుట అంతర్గత కుట్ర అగును. ఆంహ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర ఉనికిపై నిందారోపణలు చేయుట బయటి కుట్ర అగును. నేడు ఇది కూడ చాలా తీవ్రమైనది. అన్ని రకాల దాడులతో ఇస్లాంను కించపరచడం, చెరుపుటకు ప్రయత్నము జరుగుచున్నది. మసీహ్ దైవత్వమును ఒప్పించుటకు, అతని శిలువ శాపమును విశ్వసించుటకు అన్ని రకాల ప్రయత్నములు, కుట్రలు పన్నుచున్నారు.

హుజూరె అన్వర్ ఇట్లనిరి. మనము హ్రజత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాంను విశ్వసించితిమి. కనుక అల్లాహ్ తఆలాతో మన బంధము, దైవభీతి ప్రమాణము ఇతర ముస్లిముల కంటే ఎక్కువ వుండవలెను. మన కర్మల స్థితి ఇతరుల కంటే మెరుగ్గా వుండవలెను. మన కర్మలు సదా అల్లాహ్ తఆలా ప్రీతి ప్రకారము, సత్యమై వుండవలెను.

సత్కర్మలేమిటి? పవిత్ర ఖుర్ఆన్‌లో అల్లాహ్ తఆలా విశ్వాసముతో పాటు సత్కర్మలను ప్రస్తావించెను. ఎలాంటి పీడనము లేని కర్మను సత్కర్మ అందురు. మానవుని కర్మలను దొంగలు పడునని ఎల్లప్పుడు గుర్తుంచుకోవలెను. ఆ దొంగలెవరు? అవి ప్రదర్శన, గర్వము. గర్వము అనగా ఒక కర్మ చేసి మనసులోనే సంతోష పడును. అతనితో సంభవించే వివిధ ప్రదర్శనములు, పాపముల వలన కర్మలు వృథా అగును. దుష్కర్మ అనగా దౌర్జన్యము, గర్వము, ప్రదర్శన, అహంకారము, మానవ హక్కుల ఉల్లంఘనకు పాల్పడి కనీసం ఆలోచించంక పోవడం. పరలోకములో మానవులు సత్కర్మల వలన రక్షించబడినట్లే ప్రపంచములో కూడ రక్షించబడుదురు. అనగా పరలోకములో కూడ సత్కర్మల వలన మానవుడు రక్షించబడును. సత్కర్మలున్నచో అల్లాహ్ తఆలా రాజీ పడును. బహుమానములతో సత్కరించబడును. ఇదే విధముగా ప్రపంచములో కూడ సత్కర్మలున్నచో ప్రాపంచిక ఇబ్బందులు, కష్టముల నుండి మానవుడు రక్షించబడును. కుటుంబములో ఒక్క వ్యక్తి సత్కర్మలు చేసినా అందరు రక్షించబడుదురు. ఇప్పుడు మీరు పశ్చత్తాపపడినారు, ఈ పశ్చత్తాపముతో ఎంత వరకు తమను తాము పవిత్రులుగా చేసుకుంటారో అల్లాహ్ తఆలా చూడదలచెను. సదా ఇస్తిఘ్ఫార్ చేస్తుండవలెను. బాహ్యాంతర పాపములు, అతనికి తెలిసినా తెలియక పోయినా చెయ్యి, కాలు, నాలుక, ముక్కు, చెవ్వి, కన్ను అన్నిటికి చెందిన పాపముల నుండి ఇస్తిఘ్ఫార్ చేయవలెను. శరీరములోని ప్రత అవయవము పాపము నుండి దూరముండవలెనని ప్రార్థన చేయగలరు. ఈ రోజులలో ఆదమ్ అలైహిస్సలాం ప్రార్థన చేయవలెను. అదేమనగా ربنا ظلمنا انفسنا وان لم تغفرلنا وترحمنا لنکونن من الخاسرین۔ ఈ ప్రార్థన ఆరంభములోనే స్వీకరించబడెను. నిర్లక్ష్యముగా జీవితము గడపకుము. నిర్లక్ష్యముతో జీవితము దగపనివారు శక్తికి మించిన ఆపదలో పడరు. దైవాదేశము వెలువడనిదే ఏ ఆపద సంభవించదు. رب کل شیء خادمك رب فاحفظنی وانصرنی وارحمنی۔ ఈ ప్రార్థన దైవవాణి ద్వారా అల్లాహ్ తఆలా నాకు తెలిపెను. సర్వము అల్లాహ్ తఆలా చేతిలోనే గలదని మేము నమ్ముతాము. ఈ శుక్రవారము నుండి అల్‌హకమ్ పునఃప్రారంభమైనదని హుజూర్ ప్రకటించిరి.

*(Summary: Office Nashr-o-Isha'at, Translation: Incharge Telugu Desk)*

BOOK POST (PRINTED MATTER)

To,

.......................................................................

.......................................................................

.......................................................................